# దళిత బంధులో మాలలకు సమన్యాయం కావాలి

- న్యాయం జరిగే వరకూ ఈ పోరాటాలు ఆగవు
- దళితులను ఉద్ధరిస్తున్నట్టు గొప్పలు చెప్పుకుంటున్న కేసీఆర్ ప్రభుత్వం
- మాలలు నమ్మితే ప్రాణం ఇస్తారు లేదంటే బొంద పెడతరు
- మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పూల రవీందర్
- అంబేద్కర్ సెంటర్ నందు ఒకరోజు నిరసన దీక్ష
- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి
- సంఘీభావం తెలిపిన టిసిసిసి సభ్యులు నాగా సీతారాములు



**శామ్, జూలై14(కెరటం ప్రతినిధి)**

దళిత బంధులో మాలలకు సమన్యాయం కావాలని, తమకు న్యాయం జరిగే వరకూ ఈ పోరాటాలు ఆగవని, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు మళ్లించి దళితబందు ఇస్తున్న సీఎం కేసీఆర్ దళితులను ఉద్ధరిస్తున్నట్టు గొప్పలు చెప్పుకుంటున్న చెప్పుకుంటు న్నారని, మాలలు నమ్మితే ప్రాణం ఇస్తారు లేదంటే బొంద పెడతరని మాల మహానాడు భద్రాద్రి కొత్త గూడెం జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం నియోజక వర్గంలోని పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ నందు జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు దళిత బంధులో మాలలకు సమన్యాయం కావాలని శుక్రవారం ఒకరోజు నిరసన దీక్షా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు పూల. రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా ప్రారంభించిన దళిత బంధు పథకంలో మాలలకు ప్రాధాన్యత కల్పించి మూడో విడత దళిత బంధువు 50% మాలలకు కేటాయించాలని, రెండో విడత దళిత బందులో మాలలకు అన్యాయం జరిగిందని మాలలకు దళిత బంధు పథకంలో న్యాయం జరిగే వరకూ ఈ పోరాటాలు ఆగవని ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళించి, మాయి మాకే పెట్టి, ఏదో దళితులకు ఉద్ధరిస్తున్నట్టు గొప్పలు చెప్పుకుంటున్న కేసీఆర్ ప్రభుత్వం మాలలను దృష్టిలో ఉంచుకొని సమన్యాయం చేయాలని, లేదంటే మాలలు నమ్మితే ప్రాణం ఇస్తారు లేదంటే బొంద పెడతారని హెచ్చరించారు. కావున ఇకనైనా ప్రభుత్వం మేల్కొని మాలలకు న్యాయం చేయాలని



డిమాండ్ చేయడం జరిగింది. నిరసన దీక్ష తదనంతరం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావాన్ని తెలియజేసిన వివిధ రాజకీయ పార్టీల ,కుల సంఘాల నాయకులు అందరికీ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు గుడివాడ.రాము, దాసరి.అశోక్, కల్పన, రవి కిరణ్, సంతోష్ కుమార్, సంపత్, ఓదెలు, బడుగు.భాస్కర్ రావు, రాజేష్, విజయలక్ష్మి, రమాదేవి, స్వర్ణలత, నరేందర్ ,మోహన్‌రావు, రామస్వామి, సతీష్, మోహన్, మూర్తి, సోమరాజు, కార్తీక్, ప్రవీణ్, కిరణ్, సోను, దేవా తదితర మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా ‘టీసీఈఐ ఎస్ఐడబ్ల్యుపిసి గ్లోబల్ 2023’

- టీసీఈఐ ఎక్సలెన్స్ అవార్డుల కార్యక్రమాలను భారీఎత్తున నిర్వహిస్తున్న తెలంగాణ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ




**హైదరాబాద్, జూలై14(కెరటం ప్రతినిధి)**

భారతదేశంలో అతిపెద్ద రీజినల్ ఈవెంట్స్ అసోసియేషన్‌లలో ఒకట్కెన తెలంగాణ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ (టీసీఈఐ) ప్రతిష్టాత్మకమైన టీసీ ఈఐ ఎస్ఐడబ్ల్యుపిసి గ్లోబల్ 2023 సదస్సును, టీసీఈఐ ఎక్సలెన్స్ అవార్డుల కార్యక్రమం నిర్వహి స్తున్నది, హైదరాబాద్‌లోని హెచ్ఐసిసి, హైటెక్స్‌లో 2023 జూల్కె 24 మరియు 25వ తేదీలలో అట్టహా సంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలకు తెలంగాణ టూరిజం సహకారం అందిస్తున్నది. ముఖ్య అతిథి తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ శ్రీనివాస్ గౌడ్, గౌరవ అతిథి తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక, క్రీడలు, పంచాయత్ రాజ్, గ్రామీణాభివృద్ధి, ప్రధాన కార్యదర్శి, సందీప్ సుల్తానియా, ఐఏఎస్ బీ బేగంపేటలోని ది ప్లాజాలో జరిగిన విలేఖరుల సమావేశంలో ప్రతిష్టాత్మక సౌత్ ఇండియన్ వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ (ఎస్ఐడబ్ల్యుపీసీ) మరియు టీసీఈఐ ఎక్సలెన్స్ అవార్డుల వివరాలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్, బిజినెస్ హెడ్, టీ.జీ. శ్రీకాంత్, టీసీఈఐ, ప్రెసిడెంట్, బలరామ్ బాబు, టీసీఈఐ, జనరల్ సెక్రటరీ, రవి బూర, ఎస్ఐడబ్ల్యుపీసీ, కన్వీనర్, శ్రవణ్ మాదిరాజు, టీసీఈఐ ఈవెంట్ ఎక్సలెన్స్ అవార్డ్స్, కన్వీనర్, రమేష్ ముప్పన, టీసీఈఐ, ట్రెజరర్, తౌఫిక్ ఎమ్ ఖాన్, టీసీఈఐ, కో-కన్వీనర్, జాయింట్ సెక్రటరీ, ఫర్హా ఖుదారీ, టీసీఈఐ, కో-కన్వీనర్, ఎగ్జిక్యూటీవ్, డాక్టర్ సౌరభ్ సురేఖ పాల్గొన్నారు.



## లైటింగ్ టవర్స్ పనులు పర్యవేక్షించిన ఎండి.రజాక్

**శామ్, జూలై14(కెరటం ప్రతినిధి)**

చుంచుపల్లి మండలం రుద్రంపూర్ ప్రొ:జయశంకర్ గ్రౌండ్ నందు గ్రౌండ్ విస్తరణ పనులలో భాగంగా, గ్రౌండ్ చుట్టూ లైటింగ్ టవర్స్ కోసం గతంలో జి.ఎంను అడగడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి టవర్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. గ్రౌండ్ చుట్టూ లైటింగ్ టవర్స్ వేసే క్రమంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, వర్క్ షాప్ హెచ్.ఓ.డి,టి.శ్రీకాంత్,సర్వే ఆఫీసర్ ,సివిల్ సూపర్వైజర్స్, నాయకులు, క్రీడాకారులు శుక్రవారం పాల్గొన్నారు. గ్రౌండ్ నందు లైటింగ్ టవర్స్ ఏర్పాటు చేస్తున్నందుకు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెంరాజుకు క్రీడాకారులందరూ కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్‌తో పాటు బ్రాంచ్ సెక్రెటరీ నిమ్మల రాజు, ఏరియా వర్క్ షాప్ ఇంజనీర్లు ఉపేందర్ బాబు, అనిల్, ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష, సుద్దాల నర్సింగం, సివిల్ సూపర్వైజర్స్, బెనహర్, దుర్గ ప్రసాద్, సర్వే టీం సుబ్రహ్మణ్యం , కుంట్ల శంకర్, ఆలం, హనోక్ రాజ్, వినయ్, ఈ నాగభూషణం, భాస్కర్,మురళి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లోపల మరింత సౌకర్యవంతంగా..

**ప్రయాణికులతో పాటు లగేజీని ఫ్లాట్‌ఫామ్ వరకు తీసుకెళ్లేందుకు ప్రారంభమైన తేజో భారత్ వాహనాలు !**

**హైదరాబాద్, జూలై14(కెరటం ప్రతినిధి)**

దక్షిణ మధ్య రైల్వేతో కలిసి రాగ్నాయి యాడ్స్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో తేజో భారత్ కార్ట్స్ పేరుతో నూతనంగా బగ్గీ సర్వీస్ ప్రయాణ సదుపాయాన్ని ప్రారంభించింది. ఈ సర్వీస్ ద్వారా ప్రయాణీకులు తాము చేరుకోవలసిన ప్లాట్‌ఫారమ్‌లకు బ్యాగేజీని మోసుకుంటూ వెళ్లే సమస్య తీరి వారి మొత్తం ప్రయాణ అనుభవాన్ని సౌకర్యవంతం చేస్తుంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ డివిజన్, డీఆర్ఎమ్, అభయ్ కుమార్ గుప్తా, ప్రత్యేక అతిథిగా తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీఎస్ఐడీసీ), చైర్మన్, డాక్టర్ వేణుగోపాలా చారి హాజరై సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఎంతో మంది కోరుకునే ప్యాసింజర్ సర్వీస్ తేజో భారత్ కార్ట్స్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిధులుగా సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ డివిజన్, ఏడీఆర్ఎమ్ (ఓ) రాజీవ్ కుమార్ గంగేలె, సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రా బాద్ డివిజన్, సీనియర్ డీసీఎమ్, ఎమ్. బసవరాజు విచ్చేసారు. రాగ్నాయి యాడ్స్, డైరెక్టర్, పవన్ కుమార్ టీఎస్‌కే ఈ సర్వీస్‌కు సంబంధించిన పూర్తి వివరాలను మీడియాకు వివరించారు. సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ డివిజన్, డీఆర్ఎమ్, అభయ్ కుమార్ గుప్తా మాట్లాడుతూ, గోల్ఫ్ కార్ట్ లేదా మనం ఎలక్ట్రిక్ బగ్గీ గా పిలిచే వాహనాల సేవను మన ప్రయాణీకుల ఉపయోగం కోసం సికింద్రాబాద్ స్టేషన్‌లో ప్రారంభమైంది.